కామెడీ కథ

# పరుగునా? ఇటువంటి ఘటన!!

ఆరో ఆదివారం అమావాస్య కాదు కానీ...

అప్పుడు వ త్రం అర్ధరాత్రి పన్నెండు గంటలు.

స్థలం...ఊరిమధ కబ్జా చేసి కట్టేసిన ఇళ్ల మధ్యనున్న ఇరుకు స్మశానం. సీన్...

చుట్టూ ఉన్న స్ట్రీట్ లైట్స్ మధ్య దేదీప్యమానంగా వెలిగిపోతున్న ఆ స్మశానం మధ్యలో ఉన్న ఏ నాటి తుమ్మ చెట్టు...దాని కిందా మీదా ఎన్నెన్నో దెయ్యాలు. అవన్నీ పర బాసరగా ఏవిటేవిటో మాట్లాడేసుకుంటున్నాయి.

ఇంతలో...

వాళ్లందరి గోలనీ పట్టించుకోకుండా వ్వున అక్కడికి దూసుకొచ్చిందో ఆకారం!

దాన్ని చూడగానే అక్కడున్న దెయ ్యలన్నీ సైలెంటయిపోయాయి.

''ఇంకో దెయ్యం'' కొత్తగా వచ్చిన ఆకారాన్ని చూస్తూ ఓ దెయ్యం గుసగుసలాడింది.

''ఎవర్నువ్వు?'' కొత్తగా వచ్చిన ఆకారాన్ని నిలదీసిందో పిల్ల దెయ్యం.

''కనిపించట్లేదూ, నీలాగే దెయ్యాన్ని'' జవాబిచ్చిందా ఆకారం.

''పేరేవిటో?'' నడివయసు దెయ్యం ఆరా అది.

అప్పారావుకో దారి క ంచింది.పరిష్కారం దొరికింది.
ఆ ఆనంద ో కెవ్వున అరిచాడు.
కీసరబాసరమన డు. ఎగిరి గంతులేశాడు.
స్మశానంలో ఉన్న సమ ధులన్నింటిమీదా పడి పొర్లాడు.
అలసిపోయి, ఆగి...ఆ సపడుతూ తనకొచ్చిన ఐడియాని
మిగిలిన దెర ్యలన్నింటికీ చెప్పాడు.

''అప్పారావు''

''ఎందుకింత హఠాత్తుగా చచ్చిపోయా ''

ఆ ప్రశ్నకి జవాబుగా దీర్ఘంగా నిట్టూ డు అప్పారావు. ''ఏం చెప్పేది? అదంతా పెద్ద ''

బరువుగా అన్నాడు.

ఆ జవాబు వింటూనే అక్కడున్న దె ్యాలన్నీ హాహాకారాలు చేశాయి. కీసరబా గా అరుస్తూ అటూ ఇటూ చెల్లాచెదురం పోయాయి. చూస్తున్న అప్పారావు వాళ్లంతా దుకలా పారిపోతున్నారో అర్థంకాక ఆశ్చ పోయాడు. ఎందుకైనా మంచిదని తనూ వాళ్ల కే గాల్లో ఎగరడం ప్రారంభించాడు.

''దయచేసి ఆగండి. నేనూ మీలాంటి వాడినే! నన్నూ మీలో ఒకడిగా చేసుకోండి'' మళ్లీ గొంతుచించుకున్నాడు.

అయినా పారిపోతున్న దెయ్యాలు విన్లేదు.

''నన్ను చూసి మీరంతా ఎందుకలా పారిపోతున్నారో కనీసం అదయినా చెప్పండి...ప్లీజ్'' అర్థించాడు.

అప్పుడు...పారిపోతున్న దెయ్యం ఒకటి ధైర్యం చేసుకుని ఆగింది. వెనక్కి తిరిగి అప్పారావు వైపు చూసింది.

''నువ్వు టీవీలో వచ్చే జీడిపాకం సీరియల్స్‌లోని డైలాగ్స్ చెబుతున్నావు. అవంటే మాకు భయం! అందుకే పారిపోతున్నాం'' కీచుగా అరిచి వెనక్కి తిరిగి మళ్లీ అదే పరుగందుకుంది.

అప్పారావుకి విషయం అర్థమైంది. నాలుక్కరుచుకున్నాడు. ఆ తర్వాత ఠక్కున పరుగాపేశాడు.

''ఓ నా సోదరసోదరీ దెయ్యాల్లారా! పిల్ల పిశాచాల్లారా! దయచేసి మీరంతా ఆగండి. నా మాట వినండి. ఇంకెప్పుడూ పొరపాట్న కూడా నేను టీవీ సీరియల్స్ డైలాగ్స్ చెప్పననీ, మామూలుగా మనం మాట్లాడుకునే భాషే మాట్లాడతాననీ ప్రతిజ్ఞ చేస్తున్నాను. కనుక...మీరంతా ఆగండి. పారిపోకండి.'' గొంతు చించుకుని మరీ అరిచాడు.

ఆ మాటలు విన్న దెయ్యాలన్నీ ఠక్కున ఆగిపోయాయి. వెనక్కి తిరిగి అప్పారావుకేసి అపనమ్మకంగా చూశాయి. వాటి సందేహం అతనికి అర్థమయింది.

''అసలు నా ప్రాణం పోయిందే టీవీ వల్ల. అందుకే అదన్నా దాని ప్రోగ్రాంలన్నా నాకు పరమ ఎలర్జీ. నా మాట నమ్మండి'' అన్నాడు మరోసారి.


దెయ్యాలన్నింటికీ నమ్మకం కుదిరింది. తమలో తాము గుసగుసలాడుకుంటూ తిరిగి స్మశానంలోని తుమ్మ చెట్టు కిందకి చేరాయి.

''ఇప్పుడు చెప్పండి. అసలు దెయ్యాలన్నీ ఆంజనేయుడంటే భయపడతాయి. కానీ, అందుకు విరుద్ధంగా మీరంతా బుల్లితెరకి భయపడుతున్నారు. ఇందుకు కారణం ఏవిటో దయచేసి తెల్పండి'' దెయ్యాలన్నీ స్థిమితపడి ఆగి ఆయాసం తీర్చుకుంటున్నట్టు నిర్ధారణ అయ్యాక అప్పుడు అడిగాడు అప్పారావు.

అతను అడిగిన ఆ ప్రశ్నకి దెయ్యాలన్నీ మొహాలు చూసుకున్నాయి. ఆపై గాఢంగా నిట్టూర్చాయి. అప్పుడు ఒక్కో దెయ్యం లేచి వరసగా తమ అనుభవాల్ని వెల్లడించడం ప్రారంభించాయి.

ముందుగా ఓ వృద్ధ దెయ్యం లేచింది. గట్టిగా నిట్టూర్చి శూన్యంలోకి చూస్తూ చెప్పడం ప్రారంభించింది.

''నా పేరు సుదర్శనరావు. రిటైర్డ్ హెడ్ మాస్టర్ని. నాకంటూ ఏ దురలవాట్లూ లేవు, భార్యాపిల్లలు కోరిన కోరికలు తీర్చడం తప్ప. ఓసారి వాళ్లంతా ఓ కోరిక కోరారు టీవీ కొనమని. కొని పడేశాను. అదీ కలర్ టీవీ. అంతే! అప్పట్నుంచీ మా ఇంటి పరిస్థితులు మారిపోయాయి. ఎవరికి వారే యమునాతీరే అన్నట్టుగా అయిపోయారంతా. ఇంట్లో అందరికీ టీవీ ధ్యాసే తప్ప పక్కవాళ్లు ఏమయిపోతున్నారో పట్టించుకోవాలన్న ఆలోచనే లేదు. నా భార్య టీవీ సీరియల్స్ ధ్యాసలోపడి వంట సరిగ్గా చెయ్యడం మానేసింది. మా కొడుకు స్పోర్ట్స్



చానెల్ పిచ్చిలోపడి కుటుంబాన్ని పట్టించు వడం మానేశాడు. మా కోడలు టీవీ క్విజ్‌ల ్యసలో పడి సంసారం గురించి పట్టించుకోవడ మానే సింది. నా మనవలుకార్టూన్ ఫిలింస్ పి ోపడి చదువు గురించి పట్టించుకోవడం మా శారు. ఈ విధంగా టీవీ మా ఇంటిల్లిపాదినీ ానసి కంగా దూరం చేసేసింది.

ఈ విషయం ఉద్యోగంలో ఉన్న సేపు నాకు తెలియలేదు. తీరా గ్రహించేస నేను రిటయిరైపోయాను. అప్పటికే పరిస్థితి క్కది ద్దుకోలేనంతగా నా చెయ్యి దాటిపో ంది. ఓరోజు నాకు ఛెస్ట్ పెయిన్ వచ్చింది. టీ చ్చిలో పడిపోయిన మా వాళ్లందరూ నొప్పితో లవిల్లా డుతున్న నన్ను గమనించలేదు. నేను పిల్చినా వాళ్లకది వినపడలేదు. ఫలితంగా వాళ్లు వీ ఆఫ్ చేసి వచ్చేసరికి నా ప్రాణం పోయింది. ర్తిగా ఆయుర్దాయం తీరకుండా పోవడం వ నేనిలా అయ్యాయనన్నమాట'' చెప్పడం పూర్తిచే మరో సారి దీర్ఘంగా నిట్టూర్చిందా వృద్ధ దెయ!

ముసలి దెయ్యం విషాదకథ వల్ల అ డున్న మిగిలిన దెయ్యాల మనసులు ంచిపో యాయి. హృదయాలు ద్రవించిపో ాయి. అంచేతనే-కాసేపు అన్నీ మౌనంగా ండిపో యాయి.

ఆ తర్వాత మరో కుర్ర దెయ ం లేచి చెప్పడం ప్రారంభించింది.

''నా పేరు సురేష్! వయసు ముప్ఫ ్యే! ఓ ప్రయివేట్ కంపెనీలో కంప్యూటర్ అసిస్టెంట్‌గా చేసుకుంటూ చీకూచింతా లేకుండా జీవితం గడిపేస్తున్నాను. అలాంటి నాకు ఓసారి కడుపులో నొప్పి వచ్చింది. హాస్పిటల్‌కి వెళితే అపెండిసైటిస్ అన్నారు. ఆపరేషన్ చెయ్యాలన్నారు. చేశారు. అయితే నా కడుపులో కత్తెర్లుంచి కుట్టెయ్యడం వల్ల ఆపరేషన్ ఫెయిలయింది. నేనిలా అయ్యాను. నా ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయి నేను శరీరాన్ని వదలి ఆత్మగా మారిన తర్వాత తెలిసింది... నాకు ఆపరేషన్ చేసిన డాక్టర్ ధ్యాసంతా ఆరోజు టీవీలో వస్తున్న వన్ డే క్రికెట్ మాచ్ మీద ఉండడం వల్లనే ఇంత పొరపాటు జరిగిందని. ఆ విధంగా నా చావుకి కారణం పరోక్షంగా టీవీనే'' చెప్పేసి తప్పుకున్నాడు.

అటు తర్వాత మిగిలిన దెయ్యాలన్నీ ఒక్కటొక్కటిగా లేచి తమ అనుభవాల్ని వివరించడం ప్రారంభించాయి. ఏవి చెప్పినా ఆఖరికి తమ చావుకి కారణం టీవీయే అని మాత్రం తేల్చిపారేశాయి.

**అగస్త్యప్రగడ హేమంత**

అందరి కథలూ చెప్పడం పూర్తయింది. ఇక ఆఖర్న అప్పారావు మిగిలాడు.

దెయ్యాలన్నీ ''మరి నీ కథేంటి?'' అన్నట్టుగా చూశాయతని వైపు. గొంతు సవరించుకుని గాఢంగా నిట్టూర్చి చెప్పడం ప్రారంభించాడు అప్పారావు.

ఇలా అవన్నీ ఒకరి అనుభవాల్ని మరొకరు చెప్పుకుని తేలికపడి మీటింగ్ ముగించేలోపలే మరో నాలుగు టీవీ బాధిత ఆత్మలు ఎగిరొచ్చి ఆ సంఘంలో చేరిపోయాయి.

ఇదంతా చూస్తున్న అప్పారావుకి ఆవేదన కలిగింది.

ఆవేశం ముంచుకొచ్చింది.

ఇలా ఎంత కాలం?

మనిషి టీవీ చూస్తూ, వినోదం విపత్తుగా మారిపోయి, అకాల మరణం పొంది క్షణాల్లో ఆత్మలుగా రూపాంతరం చెందే ఈ దుర్గతి ఎంత కాలం? అనిపించింది.

ఆ ప్రశ్నల్నే మిగతా దెయ్యాల్ని ఆవేశంగా అడిగాడు.

ఆ ప్రశ్నలు వింటూనే అవన్నీ హాహాకారాలు చేశాయి తప్ప అతనికి సరయిన జవాబివ్వలేకపోయాయి.

ఇంక అప్పుడు అప్పారావే నడుం కట్టాడు. అంతా తానే అయి ఆ సమస్యకి పరిష్కారం ఆలో

# శ్రీమంతులైన నిరుపేదలు

నిరుపేదలుగా పుట్టి, శ్రీమంతులుగా మరణించిన ప్రముఖులు ఎంతోమందో ఉన్నారు. ఆత్మవిశ్వాసం, పట్టుదల- నిరుపేద స్థాయి నుండి, సంపన్నుల స్థాయికి ఎదగడానికి రాచబాట వేస్తాయి.

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన సాల్వేషన్ ఆర్మీ సంస్థాపకుడైన 'విలియం బూత్' లండన్ నగరంలో సాధారణ వడ్డీ వ్యాపారస్థుడి దగ్గర పనిచేసే ఒక మామూలు గుమాస్తా.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడిగా పనిచేసి మరణించిన నా...ర్, ఒక పోస్టాఫీసులో పనిచేసే సా...న్య గుమాస్తా కొడుకు.

'చార్లెస్ డికెన్స్' గర్భదరిద్రుడు... జన్మించాడు. ఇతని తండ్రి చే... అప్పులు, వడ్డీలు తీర్చలేక జై...పాలయ్యాడు. అయితేనేం త...తి కాలంలో చార్లెస్ డికెన్స్ గొ... రచయిత అయ్యాడు.

'హెచ్.జి.వెల్స్' లండన్ నగరం... ఒక చిన్న స్టోర్సులో రోజుకు పద...బుగు గంటలు పనిచేసే ఓ సాధారణ గుమాస్తా. ఇతడు మరణించే నాటికి సుమారు డెబ్బై అయిదుకు పైగా గ్రంధాలు రచించి, గొప్ప రచయితై కోటీశ్వరుడయ్యాడు.

నిరుపద కుటుంబం జన్మించిన 'ఎమ్.ఎస్.కన్నమ్‌వార్' దినపత్రికలు అమ్ముతూ జీవనం గడిపేవారు. తరువాతి కాలంలో ఇతడు టికెట్ కలక్టరుగా పనిచేస్తూ కనీస సౌకర్యాలు కూడా లేని స్థితిలో కాంగ్రెస్ భవనంలో పత్రికలు పరుచుకుని పడుకుంటూ వీధిలో నివసించేవాడు. అతనే తరువాత మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మరణించాడు.

డార్జిలింగ్‌లో నేపాల్ షెర్పా కూలీ 'టెంజింగ్ నార్కే' ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి కీర్తినార్జించాడు. సాహసం, పట్టుదల ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చునే దానికి ఇలాంటి ప్రముఖ వ్యక్తులే ఉదాహరణలు.

-సింధు

---

చించాడు.

రెండు రాత్రులూ రెండు పగళ్లూ గడిచ...యి. అప్పారావుకో దారి కనిపించింది.

పరిష్కారం దొరికింది.

ఆ ఆనందంలో కెవ్వున అరిచాడు.

కీసరబాసరమన్నాడు.

ఎగిరి గంతులేశాడు.

స్మశానంలో ఉన్న సమాధులన్నింటి...నా పడి పొర్లాడు.

అలసిపోయి, ఆగి...ఆయాసపడుతూ ...న కొచ్చిన ఐడియాని మిగిలిన దెయ్యాలన్ని...కీ చెప్పాడు.

అతని ఆలోచన విన్న దెయ్యాలన్నీ చాలా... పిశాచ నృత్యం చేశాయి. ఆ తర్వాత ... స్మశానం వదలి తలో దిక్కుకీ ఎగిరిపోయా...

★★★

తెల్లారింది.

అదో మధ్య తరగతి కాలనీ!

అందులో ఓ సుందర్రావిల్లు.

అక్కడ పొద్దున్నే ఫొటోలతో సహా వచ్చే సుత్తి పాటల దిక్కుమాలిన కార్యక్రమం చూ... కోసం నిద్రకళ్లతో మంచంమీంచి లేచొచ్చి స్వి... వేశాడు సుందర్రావు.

ఎదురుగా కనిపించిన దృశ్యం చూసి అతని కళ్లు పత్తికాయల్లా విచ్చుకున్నాయి.

టీవీ ఆన్ చేసేయ్యగానే...స్క్రీన్ మీద ప్రోగ్రాం రావడానికి బదులుగా టీవీ ముందర దెయ్యాలు అడ్డం మొదలెట్టాయి.

వాటిని చూడగానే సుందర్రావుకి పై ప్రాణాలు పైనే ఎగిరిపోయాయి.

కెవ్వుకెవ్వుమంటూ చావు కేకలు పెట్టసాగాడు. అతని కేకలు విని పరుగెత్తుకు రావడానికి అక్కడెవరూ లేరు. ఎందుకంటే అదే సమయానికి అలాంటి చావుకేకలే చుట్టుపక్కల ఇళ్లలో కూడా వినిపించసాగాయి.

ఉదయాన్నే లేచి ఖర్మం కొద్దీ టీవీ ఆన్ చేసిన ప్రతి ఇంట్లోనూ దెయ్యాలు ప్రత్యక్షం అయిపోయాయి. ఎక్కడయితే టీవీలు ఆఫ్ చేసి ఉన్నాయో అక్కడ దెయ్యాలు లేవు.

ఈ రహస్యం క్షణాల్లో స్టేట్ మొత్తం పాకిపోయింది. మంత్రతంత్రాల్లో ఉద్దండ పండితులైన వాళ్లంతా దెయ్యాల్ని పారిపోయేలా చెయ్యడానికి విశ్వప్రయత్నాలు చేశారు.

కానీ టీవీ ఆఫ్ చెయ్యకుండా దెయ్యాల్ని మాయం చెయ్యడం వాళ్లతరం కాలేదు. దాంతో ప్రజలంతా భయభ్రాంతులయ్యారు. బతికుంటే తోలుబొమ్మలాట చూసి బతకచ్చు కానీ టీవీలు మాత్రం పెట్టకూడదన్న నిర్ణయానికి వచ్చేశారు.

దాంతో అంతా టీవీలు పెట్టడం మానేశారు. దేశ వ్యాప్తంగా ఏ ఇంట్లోనూ టీవీలు మోగడం మానేశాయి. టీవీలు అమ్మే షాపులు మూతపడిపోయాయి. దాంతో దిక్కుమాలిన కార్యక్రమాలూ, డబ్బింగ్ సీరియల్సూ ఎడాపెడా ప్రసారం చేసే ప్రయివేట్ చానెల్స్ అన్నీ నెత్తిన ముసుగేసుకున్నాయి.

అప్పుడు...జీడిపాకం సీరియల్స్ గురించి ఆలోచిస్తూ యాక్సిడెంట్స్ చేసి ప్రాణాలు పోగొట్టుకునే వెహికల్‌వాలాలు లేరు. స్పోర్ట్స్ చానెల్ పిచ్చిలో పడి దాని గురించే ఆలోచిస్తూ పేషెంట్ల కడుపుల్లో కత్తెర్లూ, కటార్లూ వేసి కుట్టేసి వాళ్లని హరీమనిపించే డాక్టర్లు అస్సలు లేరు. క్విజ్‌ల పిచ్చిలో పడి సంసారాన్ని మర్చిపోయే అక్కల్లేరు.

అందరూ మారిపోయారు.

గత కాలపు స్వర్ణయుగం మళ్లీ తిరిగొచ్చింది.

సర్వే జనాస్సుఖినో భవంతు.

అంతా 'భూత'దయ!

